వరంగల్, జనవరి 13 : కళ కళలాడే రంగవల్లులు..., గొబ్బెమ్మలతో ముం గిళ్ళు... ఇంటింటా పిండివంటలు... ఆకాశన్నంటే గాలిపటాలను ఎగురవేస్తూ సందడి చేసే పిల్లలు, పెద్దల సందడి... ఇలా జిల్లాలోని పల్లెలు...పట్టణాల్లో సంక్రాంతి సంబరాలకు సర్వం సిద్ధమైంది. మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పల్లె వాతావరణంలో జరుగనున్నాయి. నేడు భోగి, రేపు సంక్రాంతి, ఎల్లుండి కనుమ పండుగలు ప్రజలు జరుపుకోనున్నారు. ముంగిళ్ళల్లో రంగవల్లులను అందంగా తీర్చిదిద్దేందుకు పలు రకాల రంగులను కొనుగోలు చేశారు. అలాగే రంగులు, గొబ్బెమ్మలకు ఆవు పేడ, గరిక, రేగు పండ్లు, పిండిపూసలు, నవధ్యానాల అమ్మకాలు గోదావరిఖని ప్రధానచౌరస్తాలో జోరుగా సాగుతున్నాయి. సంక్రాంతి పర్వదినంలో బోగితోనే ప్రారంభమవుతుంది. ఉత్తరాయణ కాలం మొదలయ్యే ముందు రోజున విపరీతంగా ఉండే చలిని తట్టుకునేందుకు తెల్లవారుజామున భోగిమంటల్ని వేయడం సంప్రదాయంగా వస్తున్నది. అలాగే గోదాదేవి ధనుర్మాసం మొదటిరోజు నుంచి తిరుప్పావై పాశురాలతో రంగనాథుడ్ని ఆరాధించి భోగినాడే స్వామిని వివాహమాడి ఆయనలో లీనమవ్వడం వల్లే ఈ పండుగ వచ్చిందనే కథ ప్రాచుర్యంలో ఉంది.





ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

# వరంగల్

బుధవారం 14-1-2026 | పేజీలు : 9





## మేడారం జాతరకు దాదాపు 3 కోట్ల మంది హాజరయ్యే అవకాశం

- సమ్మక్క - సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి
- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,సీతక్క

4 లో..

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు.





నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

6 లో..

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు

# జీవంతరావుపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు

**- నిర్వహించిన జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావుపల్లి గ్రామంలో మహిళలకు, యువతులకు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు,చిన్న పిల్లలు సైతం పాల్గొని ముగ్గులు వేయడంలో పోటీ పడ్డారు. అనంతరం పోటీల్లో వేసిన ముగ్గులను అనుభవం కలిగిన వారితో ఎంపిక చేసి గెలుపొందిన వారికి మంత్రి సీతక్క చేతులమీదుగా బహుమతులు అందిస్తామని రవిచందర్ అన్నారు.పోటీల్లో పాల్గొన్న వారందరికీ కూడా పాటిస్పేషన్ బహుమతులు అందిస్తామని అన్నారు.గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరు వారి కుటుంబంతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ అలోత్ దేవ్





సింగ్,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వంశీ, యూత్ నాయకులు,కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా నూతన కమిటీ ఎంపిక

**-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా చెకిలేల శ్రీనివాస్, బండి కుమారస్వామి**

**-మిగిలిపోయిన భాషాపండితులను అప్ గ్రేడ్ చేయాలి -రాష్ట్ర అధ్యక్షులు శానమోని నర్సింహులు డిమాండ్**

**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 13 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జనగామ జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా చెకిలేల శ్రీనివాస్, బండి కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శానమోని నరసింహులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిరాజు శశి కుమార్ ల ఆధ్వర్యంలో జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శానమోని నరసింహులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పదోన్నతులు పొందని భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులు పొందని తెలుగు హిందీ భాషా పండితులకు త్వరలో పదోన్నతి కల్పించేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి శశి కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2005 యాక్ట్ రద్దుచేసి భాష పండితులకు సర్వీస్ భద్రత కల్పించాలని ఆయన కోరారు.





అంతేకాకుండా నూతన విద్యా విధానంలో మూడో తరగతి నుంచి హిందీ భాషను ప్రవేశపెట్టడం వల్ల భాషలకు తగిన ప్రాధాన్యత లభించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారు గోపాల్ జి, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేందర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి అమీర్ పాషా, విజయ్ కుమార్, జనగామ జిల్లా తెలుగు హిందీ భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి


**మహాముత్తారం,జనవరి 13. ప్రజాజ్యోతి :** ఎంపీడీవో బి. నిశాంత్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం సింగంపల్లి కనుకునూరు గ్రామాలను సందర్శించారు.ఇందిరమ్మ ఇల్లు,ఉపాధి హామీ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులను,పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సింగంపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం



పురోగతిపై సమీక్షించారు.

# సమ్మక్క సారక్క సీతక్క పాట సిడి ఆవిష్కరించిన మంత్రి సీతక్క


**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రముఖ కళాకారుడు, గాయకుడు గడ్డం సంతోష్, చంద్రశేఖర్ ఆజాద్ బృందంతో కలిసి తెలంగాణ కుంభమేళా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పాట రచించి,పాడి,వీడియో రూపంలో చిత్రీకరించిన సమ్మక్క సారక్క సీతక్క పాట సిడిని మంగళవారం ప్రజా భవన్ లో మంత్రి సీతక్క చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ పాటలో మంత్రి దనసరి అనసూయ సీతక్క



కూడా తన గానం కలిపి సమ్మక్క సారక్కలపై ఉన్న బ. ా ఎో దే్వ గా ని్న పంచుకున్నారు.సమ్మక్క సారక్క జాతర కోసం గడ్డం సంతోష్ వారి బృందం పాడిన పాటను రాష్ట్ర ప్రజలందరూ ఆదరించాలని మంత్రి సీతక్క వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం సంతోష్ బృందం, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ 2 ల్యాబ్ టెక్నీషియన్ గా మానేటి వర్షిణి

**మహాముత్తారం,జనవరి 13. ప్రజాజ్యోతి:** మండల కేంద్రానికి చెందిన మానేటి కిష్టస్వామి కూతురు మానేటి వర్షిణికి గ్రేడ్2 ల్యాబ్ టెక్నీషియన్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. మంచిర్యాల్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వర్తించేందుకు నియామక పత్రాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిశ్రీ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా వర్షిణి మాట్లాడుతూ ప్రభుత్వ కొలువులో ప్రజలకు సేవ చేయాలి అనుకునే నా లక్ష్యం నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసింది.ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించడానికి ప్రోత్సహించిన నా తల్లిదండ్రులకు నా కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.



# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా కొండగొర్ల బాపు

**మహాముత్తారం,జనవరి 13. ప్రజాజ్యోతి:** ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ముత్తారం గ్రామ సర్పంచ్ కొండ గొర్లబాపు నియమితులయ్యారు. ఈసందర్భంగా వారు ఐటి మంత్రి శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బీజేపీకి పలువురి చేరికలు

**2 సంవత్సరాల కాంగ్రెస్ పాలన చూసి విసుగు చెంది బీజేపీ లోకి చేరికలు**

**-డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 13 (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం- డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట మండలంలోని రాజేశ్వరరావు పల్లి గ్రామం నుండి నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి కిసరి రాజేష్,ఎద్దురాజుకుమార్,రెడ్డి కమల్ హాసన్, పిట్టల కుమార్, బిజిని వినోద్, కిసరి సంతోష్, కిసరి శేషి, రావుల నవి చందర్, విరమళ్ళ శ్రీకాంత్, పోలు ఓదెలు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మోదీ చేస్తున్న అభివృధి బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి పథకాలకు నర్సంపేట లోని యువనాయకుడు రాణా ప్రతాప్ మీద విశ్వసంతో వారి అడుగులో అడుగై కదులుతున్న యువకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డిమాజీ ఎంపీటీసీ భాషబోయిన రాజు, సీనియర్ నాయకులు జప్పుల వీరన్న,మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము, మండల ఉపాధ్యక్షులు దుంక దువ్వ మహేష్, మండల నాయకులు సాంబయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జి.ఎం.ఆర్ వెంచర్ నందు జోయాలుకాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జిఎంఆర్ కమిటీ

**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,జనవరి 13.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎంఆర్ వెంచర్ నందు మంగళవారం రోజున జోయాలుకాస్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి బల్ల సరిత, ద్వితీయ బహుమతి మారెళ్ళ కోమల, తృతీయ బహుమతి రాచమడుగు శిరీష లకు జోయాలుకాస్ మార్కెటింగ్ మేనేజర్ వరంగల్ జోన్ సంజయ్ ఆధ్వర్యంలో, కమిటీవారు బహుమతులు అందజేశారు . అలాగే చిల్డ్రన్స్ విభాగంలో నివృతి , సమీక్షలు కన్సోలేషన్ బహుమతులు పొందారు. అదేవిధంగా జిఎంఆర్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో



పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందనం అభివృద్ధి కమిటీ నాయకులు గీట్ల సంపత్ రెడ్డి, రాచమడుగు లక్ష్మణరావు, తాత కుమార్ యాదవ్, సైండ్లనాగరాజు, గురువయ్య రామస్వామి, పురుషోత్తం, దేవేందర్రావు, వేములవాడ రమేష్ మరియు అధిక సంఖ్యలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందడి హెల్మెట్ల పంపిణీ,ముగ్గుల పోటీలు

**వర్ధన్నపేట జనవరి 13, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో సంక్రాంతి పండుగ వేడుకల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా, పోటీలో పాల్గొన్న మహిళలకు, యువతులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.420 దొంగ బోగస్ హామీలతో ప్రజలను తప్పుదారి పట్టించారు.విద్యార్థులకు ఉచిత స్కూటీలు ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు అని వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా, వర్ధన్నపేట మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిపై వివాదం కొనసాగుతోంది. గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రయత్నాలతో ఆసుపత్రి కోసం పోలీస్ స్టేషన్ వద్ద స్థలం కేటాయించగా, ఆసుపత్రికి కేటాయించిన భూమిని కాంగ్రెస్ ఎమ్మెల్యే అండదండలతో దారి మళ్లించే ప్రయత్నం జరుగుతుందన్న ఆరోపణలతో ప్రజల్లో తీవ్ర



అసంతృప్తినెలకొనిఉందనిస్థానికులు అభిప్రాయపడ్డారు.తరువాత, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకునేందుకు హెల్మెట్లు తప్పనిసరిగా ఉపయోగించాలి అంటూ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు

### ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

**వర్ధన్నపేట జనవరి 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిపోయాయి. గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళల కోసం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పండుగ సందడి నడుమ గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళను ప్రదర్శించారు.సంక్రాంతి శోభను ప్రతిబింబించే విధంగా తీరు--తీరు రంగులు, ఆకృతులతో ముగ్గులను అలంకరించడం గ్రామానికి పండుగ వాతావరణాన్ని తెచ్చింది. ఈ సందర్భంగా గ్రామంలో జరగబోయే శ్రీ రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం విజయవంతం కావాలని ప్రజలు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు పండుగల సాంస్కృతిక విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో ముగ్గుల పోటీలను నిర్వహించాం. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఇంటా పండుగ వాతావరణం, ఆనందం నిండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.బహుమతులు అందుకున్నవారు:ప్రథమ బహుమతి: బోళ్ల సింధుద్వితీయ బహుమతి: ఆకారపు శివాని రమ్యశ్రీతృతీయ బహుమతి: పసునూరి రవీనా మౌనికఅదనంగా, పోటీలో పాల్గొన్న ప్రతి



ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. గ్రామంలో ప్రతి పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు మహమ్మద్ జమీలాభి, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, గ్రామ ఏఈఓ శిరీష, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పోలసాని దేవేందర్ రావు, గొల్లపల్లి యాదగిరి, మహమ్మద్ జాఫర్, మరుపట్ల బాబు, దుగ్యాల దుర్గారావు, డోలి యాకయ్య, బిర్రు యాకయ్య, బొమ్మెర శ్రీనివాస్, బొజ్జ కృష్ణమూర్తి, బొజ్జ నాగయ్య, తక్కలపల్లి శ్రీకాంత్ రావు, బిర్రు రాములు, బిర్రు చిన్న యాకయ్య, బుర్ర చంద్రయ్య, ప్రకాష్, కాంభోజయ్య యాకయ్య, గజ్జల దేవేందర్, పొన్నం వేణు, కర్రె ఓంకార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనఅందరి బాధ్యత ఎస్సై బండి శ్రావణ్ కుమార్



**లింగాల గణపురం, జనవరి, 13 (ప్రజాజ్యోతి):** జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు పురస్కరించుకుని, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు లింగాల ఘనపూర్ ఎస్సై బండి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారుఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల వల్ల చనిపోయే వారి సంఖ్య క్యాన్సర్ వ్యాధి వల్ల చనిపోయేవారి కంటే ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత ప్రభుత్వం రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.జరుగుతున్న ప్రమాదాలలో 50% కంటే ఎక్కువ ప్రమాదాలు 35 ఏళ్ల లోపు ఉన్న యువత వల్లే జరుగుతున్నాయి.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ముఖ్యంగా పాఠశాల విద్యార్థులపై దృష్టి పెట్టడం జరిగింది, తద్వారా చిన్నతనం నుండే వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెరుగుతుంది. రేపటి తరం భవిష్యత్తు విద్యార్థులే కాబట్టి, వారు రోడ్డు నియమాలను పాటిస్తూ తమ కుటుంబాలను కూడా సురక్షితంగా ఉంచుతారనే నమ్మకంతో వారిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశారు.భద్రత అంటే మన బాధ్యతప్రమాదాలను నివారిద్దాం – మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రతిజ్ఞ చేపించారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూరహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా నావంతు సహాయంగా 20 హెల్మెట్ సొంత ఖర్చులతో ఇప్పించటం జరిగింది ప్రయాణం సురక్షితంగా సాగడమే మా మొదటి ప్రాధాన్యత. వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. మితిమీరిన వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ ప్రాణాలనే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేయకండి. రహదారి భద్రత – అందరి బాధ్యత.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రోండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, గుర్రం బాలరాజు గౌడ్ వార్డ్ మెంబర్స్ శ్రీవాణి, అజయ్, వేణుగౌడ్, నాయకులు కుర్రెముల రమేష్ గౌడ్, మారబోయిన వేణు,సతీష్, కుర్రెమూల లక్ష్మీనారాయణ మొటికె సంపత్ మాజీ ఉప సర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి కొయ్యడ సుమన్, బొజ్జం ప్రభాకర్ కొమ్మరాజుల కొమురయ్య,నరసింగ ప్రభాకర్ మాటూరి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిద్ భారత్ జీ రామ్ జీ మిషన్ జిల్లా కో కన్వీనర్ గా డాక్టర్ మహమ్మద్ రఫీ

**మహాముత్తారం,జనవరి 13.** ప్రజాజ్యోతిఃపెద్దపల్లి జిల్లా భారతీయ



జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మరియు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వికసిద్ భారత్ గ్యారెంటీ రోజు గార్ (విబిజి రామ్ జి) మిషన్ జిల్లా కో కన్వీనర్ గా డాక్టర్ మహమ్మద్ రఫీని నియమించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన కాటారం మండల అధ్యక్షులు రంజిత్ మహా ముత్తారం మండల అధ్యక్షులు పూర్ణ చందర్ మహాదేపూర్ మండల అధ్యక్షులు మనోజ్ మల్హార్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ పలిమెల మండల అధ్యక్షులు ప్రభాకర్ లకు బిజెపి సీనియర్ నాయకులకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మేడారం జాతరకు దాదాపు 3 కోట్ల మంది హాజరయ్యే అవకాశం

- సమ్మక్క - సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి
- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్,రాష్ట్ర పంచాయితీరాజ్,మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణరావు,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్,సవ్యసాచి ఘోష్, అడిషనల్ డిజెలు విజయ్ కుమార్,స్వాతి లక్రా,వివిధ శాఖ కార్యదర్శులు,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క-- సారలక్క జాతరను కుంభ మేళాకు మించి అద్భుతంగా నిర్వహించి,రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకు రావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు.ఈ మహా జాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.ఈ నిధులతో మౌళిక వసతులు,భద్రత, రవాణా,పారిశుద్ధ్యం,వైద్య సేవలు వంటి అన్నివిభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి,జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురి కాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశంనూ ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు - సామాన్య భక్తులు అనే తేడా లేకుండా,అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఈసారి జాతర ఏర్పాట్లకు రూ.150 కోట్లతోపాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ.101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకుగాను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు.శానిటేషన్, తాగునీరు,రవాణా,భద్రతలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్లను మరింత పెంచాలని కోరారు.జాతర సందర్భంగా గురుశుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని,ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని,వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు,రవాణా,ఇతరసౌకర్యాలు,భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృతస్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు.మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణ కుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు.అదేవిధంగా జాతర సమాచారాన్ని,నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/క్యూఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు,పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు,చేపట్టిన పనులు,వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క,లక్ష్మణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.



## భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 13 (ప్రజాజ్యోతి) :**
ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగలన్నిటిలో తెలుగువారికి ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా అందరికీ భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో ఆనందాలు, కనుమతో కొత్త సంతోషాలు ప్రతి ఇంటా నిండాలని కలెక్టర్ కోరారు. ముంగిళ్లలో అందమైన రంగవల్లులు, లోగిళ్లలో ఆనందపు వెలుగులు, జంగమ దేవరుల జేగంటలు , హరిదాసుల కీర్తనలు, భోగ భాగ్యాలు , సిరి సంపదలూ వెరసి అందరి జీవితాల్లో ఈ పండుగ తెచ్చే నూతన వైభవం వెల్లి విరియాలని ఆశిస్తూ, అందరికీ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన పోలీసులు

### వాహనదారులు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని సూచన

**వెంకటాపురం,జనవరి 13 (ప్రజాజ్యోతి) :**
ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న 2026 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకటాపురం పోలీసులు మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ముత్యం రమేష్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,ప్రాణ నష్టాన్ని నివారించడం,ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను,బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ప్రయాణం సురక్షితంగా--ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు.రోడ్లపై ప్రయాణించే వాహనదారులు,ప్రయాణికులకు కొన్ని ముఖ్య సూచనలు తెలియజేశారు.ద్విచక్ర వాహనదారులు,వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారులో ముందు,వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు.మద్యం సేవించి వాహనం నడపరాదు.సిగ్నల్ జంపింగ్,తప్పుదారి ప్రయాణం,అధిక వేగంతో వాహనాలు నడపరాదు.పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించి,తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని,అలాగే ప్రమాదం జరిగిన తరువాత తొలి “గోల్డెన్ అవరు సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు.”హెల్మెట్--సీట్‌బెల్ట్- సురక్షిత ప్రయాణం =సజీవంగా గమ్యం”అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి,ఉప సర్పంచ్ షేక్ సన్నీ,నూగూరు సర్పంచ్ ఇండ్ల శ్రీను,మీడియా మిత్రులు,రాజకీయ నాయకులు,ఆటో డ్రైవర్ యూనియన్,ద్విచక్ర వాహనదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిర్రు వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 13 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో మంగళవారం రాయపర్తి మండల సాక్షి విలేకరి బిర్రు నాగరాజు తల్లి బిర్రు వజ్రమ్మ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరాబోయిన వీరాస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు,మండల పార్టీ నాయకులు అయిన లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, పార్టీ ముఖ్య నాయకులు కృష్ణ రావు, గొడుగు యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు వస్తున్న భక్తులకి టోల్ మినహాయించాలి

**- ములుగు మాజీ జడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన తెలంగాణ కుంభమేళగా పిలుచుకునే మేడారం జాతర సమీపిస్తున్న సందర్భంగా ఇప్పటి నుండే భక్తుల తాకిడి పెరుగుతుందని,ములుగు జిల్లా జవహర్ నగర్ దగ్గరున్న టోల్ గేట్ తో పాటు జాతర దారిలో ఉన్న ఇతర టోల్ గేట్ల వద్ద జాతరకు వస్తున్న భక్తులకు టోల్ రుసుమును తొలగించాలని ములుగు మాజీ జడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ..టోల్ చెల్లించే దగ్గర వాహనాలు ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తుందని,దాని వల్ల ట్రాఫిక్ అంతరాయంకలుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని సంక్రాంతిపండుగ సందర్భంగా ఆంధ్రా వెళ్తున్న వాళ్ళకు ఎలాగైతే టోల్ రుసుమును మినహాయించారో అదే విధంగా మేడారం జాతరకు వస్తున్న భక్తులకు టోల్ రుసుమును జాతర సందర్భంగా ఎత్తివేయాలని బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్, ఇంటర్మీడియట్ విద్యాధికారి



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 13 ( ప్రజాజ్యోతి) :**
స్పెషల్ ఆఫీసర్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ హైదరాబాద్ నుండి వసుంధర దేవి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జితేందర్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలిశారు. 2025 - 26 సంవత్సరం గాను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రగతిని ఈ సందర్భంగా డి.ఐ.ఓ వివరించారు. 2025-26 సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 32 టి.ఎస్.ఎస్.పి.సి నియమించడం జరిగిందని, విద్యార్థులకు అందరికీ ఉచిత విద్యను అందిస్తూ నాణ్యమైన బోధనతో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్లను మెరుగు అయ్యాయన్నారు. ఈ విద్యా సంవత్సరం కళాశాలకు మైనర్ రిపేర్లకు సుమారు ఐదు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరైనవని, ప్రతి కళాశాలకు ఇంటిగ్రేటెడ్ సీసీ కెమెరాలు మంజూరై ప్రతి తరగతి గదిలో అమర్చడం జరిగిందన్నారు. ఫిజిక్స్ వాలా ద్వారా విద్యార్థులకు డిజిటల్ క్లాసెస్ ఎంసెట్ జెఈ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ హైదరాబాదులో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పడడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కళాశాలలో కంట్రోల్ రూమ్ ద్వారా బోధనను పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన పద్ధతిలో డిజిటల్ క్లాసెస్ బోధనకై ప్రతి కళాశాలకు 2 ఐఎఫ్పి, 2 ఐడిఎఫ్ లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పంపిణీ చేశారన్నారు. ప్రతి కళాశాలకు 50,000 సైన్స్ ల్యాబ్ పరికరాలు కొనుటకు మంజూరు చేయడం జరిగినదని, ప్రతి విద్యార్థికి స్టడీ అవర్స్ ఉదయం, ఈవినింగ్ అవర్స్ లో స్టడీ అవర్స్ నిర్వహిస్తూ వీక్లీ టెస్టులు నిర్వహించడం, టెస్ట్ లు అసైన్మెంట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అట్టి ప్రోగ్రెస్ ని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియపరచడం జరుగుతున్నదన్నారు. ఈ సంవత్సరం నుండి ప్రతి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశం కళాశాలలో ఏర్పాటు చేస్తూ విద్యార్థుల ప్రగతిని తెలియపరచడం జరుగుతున్నదన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు మరెన్నో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి కళాశాల ప్రిన్సిపల్ తో సమావేశం ఏర్పాటు చేస్తూ విద్యార్థుల ప్రగతిని తెలుసుకుంటూ పలు సూచనలు ఇస్తూ రిజల్ట్స్ ఇంప్రూవ్మెంట్ కి తగు సూచనలు ఇస్తున్నారని, నేటికీ అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొంది ఉన్నత స్థానాలకు చేరుకోగలరని డిఐఈఓ జితేందర్ రెడ్డి తెలిపారు.

## శాన్వి నూతన వస్త్ర ఫల పుష్ప

**అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి**

**రాయపర్తి జనవరి 13 ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో మంగళవారంబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వశపాక కొమురయ్య కొడుకు వశపాక రాజు - మమత కుమార్తె శాన్వి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ బరిగల బాబు మరియు పార్టీ సీనియర్ నాయకులు వశపాక యాకయ్య, దోకురు దేవేందర్, వశపాక మల్లయ్య, వశపాక రాజు, చిదురాల నరేష్, చిలుముల్ల అశోక్, చిదురాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తేది 13-01-2026

**రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు**

**రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో**



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వశపాక కొమురయ్య గారి కొడుకు యొక్క వశపాక రాజు - మమత గార్ల కుమార్తె శాన్వి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి ఆశీర్వదించిన. రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ బరిగల బాబు మరియు పార్టీ సీనియర్ నాయకులు వశపాక యాకయ్య, దోకురు దేవేందర్, వశపాక మల్లయ్య, వశపాక రాజు, చిదురాల నరేష్, చిలుముల్ల అశోక్, చిదురాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపులో ప్రారంభించిన

**సర్పంచ్ చిటకోరు సంపత్**

**లింగాల గణపురం, జనవరి, 13 (ప్రజాజ్యోతి) :**
మండలంలోని సిరిపురం గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు, రంజిత్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ చిటకోరు సంపత్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో ఇలాంటి హెల్త్ క్యాంప్ నిర్వహించినందుకు రంజిత్ న్యూరో యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు గ్రామ ప్రజలకు ఉచితంగా బిపి షుగర్, చర్మవ్యాధులకు, ఉచిత మందులు పంపిణీ తో పాటు టెస్టులు నిర్వహించడం జరిగింది అని అన్నారు ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్సు గాని లలిత పంచాయతీ కార్యదర్శి బోట్ల శంకర్,వార్డ్ సభ్యులు, బండ్రు బీరయ్య, బస్వాగని విట్టల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బస్వాగని ఉపేందర్, వేముల కృష్ణా రెడ్డి, బొమ్మేలా మల్లేష్,డాక్టర్ రంజిత్, డాక్టర్ నవ్య ఆశవర్కర్స్ సందేనా అనిత, రమ, ఫీల్డ్ అసిస్టెంట్ సారయ్య వీవోఏ ఊర్మిళ, గ్రామ సీనియర్ నాయకులు బర్ల సిద్దులు, సందేనా, రమేష్,బస్వాగని అనిల్ బస్వగాని శ్రీను, ఎండి రహీమ్,సందేనా ఆంజనేయులు, దయ నాగేష్,గ్రామ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే సి పి ఎం అభ్యర్థులను గెలిపించండి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**



**నర్సంపేట జనవరి 13 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.. అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో గడిచిన 10 సంవత్సరాలు పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని మాటలు చెప్పిన గత ప్రభుత్వాలు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు, అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నర్సంపేట పట్టణ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, మాదన్నపేట నాగూర్లపల్లె ముతోజిపేట మహేశ్వరం రాజ పల్లె ,రాములు నాయక్ తండా, పర్శనాయక్ తండా గ్రామాలను ఎక్కువగా అభివృద్ధి చేయాలని అన్నారు , విలీనం చేసిన ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఆ గ్రామాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు , ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో సీపీఎం కృషి చేస్తున్నదని పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్,పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలాలరావు, కట్కూరు శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు,ఎండి ఫరీదా, వజ్జంతీ విజయ,ఉదయగిరి నాగమణి,రుద్రరాపు లక్ష్మీ, కలకోటి అనిల్,బిట్ర స్వప్న,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీల పేరుతో 420 మోసపు హామీలు ఇచ్చి.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఒక కొత్త పెన్షన్ కూడా అమలు చేయలేదు**

**-18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**



**నర్సంపేట జనవరి 13 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో 18వ వార్డు వికలాంగులు, వితంతువులు,వృద్ధులతో మున్సిపల్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేసి.. మరోసారి మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించినారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూతెలంగాణ రథసారథి మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ అనేక ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రనీ సాధించి..సాధించిన రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వనీ అధికారంలోకి తీసుకొచ్చి..ఆనాడు కాంగ్రెస్ హయాంలో వృద్ధులకు 200,వికలాంగులకు 500 రూపాయలు పెన్షన్ ఉండగా. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబంలో తానే ఒక పెద్ద కొడుకా భావించి. వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు 200 పెన్షన్ ని 2000 రూపాయలు పెంచి..అదేవిధంగా వికలాంగులకు 500 రూపాయలు పెన్షన్ ఉండగా 4000 రూపాయలకు పెంచడం జరిగింది.. కెసిఆర్వృద్ధాప్య, వితంతువు, ఒంటరిమహిళ పెన్షన్ 2000రూపాయలే ఇస్తున్నాడు..దివ్యాంగులకు 4000 రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే .. వచ్చిన 100 రోజుల్లోనే 2000 పెన్షన్ కాస్త 4000 చేస్తాం అని, వికలాంగుల 4000 రూపాయల పెన్షన్ 6000 చేస్తాం అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి వారి ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది అని అన్నారు .అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు అని.. పెంచుతామన్న పెన్షన్లు డబ్బులు పెంచకపోవడమే కాకుండా..ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదు అని తెలియజేశారు..ప్రజా పాలన పేరుతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి..పలుమార్లు దరఖాస్తులు స్వీకరించి...స్వీకరించిన దరఖాస్తులను చెత్తకుప్పలో పడేసినారు అని అన్నారు..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ప్రజలు ఆకర్షితులై నమ్మి మీకు ఓట్లు వేస్తే.. వారిని ఈరోజు నట్టేంట ముంచినారు అని తెలియజేశారు..ఇప్పటికైనా ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలి అని. ఇచ్చిన హామీ ప్రకారం కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఽ మీరు పెంచుతామన్న పెన్షన్ డబ్బులు పెంచాలని..లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి..మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించినారు.

# నూతన విద్యుత్తు లైను కు శంకుస్థాపన చేసిన సర్పంచ్

**గ్రామంలో ముమ్మరంగ పారిశుద్ధ్య పనులు**

**బాధ్యతలు చేపట్టిన రోజునుండి అభివృద్ధికి నిరంతర కృషి**

**గ్రామ సర్పంచ్ రాపాక పద్మ**



**రాయపర్తి జనవరి 13 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాపాక పద్మ సోమవారం నూతన విద్యుత్ లైన్ మరియు అంగడి ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పక్కన చెట్లను తొలగించి పరిశుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ కాట్రపల్లి బస్ స్టాప్ నుండి దుర్గమ్మ తల్లి ఆలయం వరకు నూతన విద్యుతు లైన్ కు శంకుస్థాపన చేసి అట్టి పనులకు వెంటనే శ్రీకారం చుట్టి ఎన్నో ఏండ్ల ప్రజల కోరిక నెరవేర్చడం జరిగింది దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో వెలుగులు నింపుతానని అన్నారు. అదేవిధంగా అంగడి ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పక్కన చెట్లు పెరిగి చాలా సమస్యగా మారింది వాటర్ ట్యాంక్ కింద నీరు నిల్వ ఉండి దోమలు మరియు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. వెంటనే అక్కడ ఉన్న చెట్లను తొలగించి వాటర్ ట్యాంక్ చుట్టూ పరిశుభ్రం చేయించి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామ ప్రజల సహకారంతో ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేస్తానని హామీ

# నల్లబెల్లిలో గ్రామైక్య సంఘాల సమావేశం

**ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ**





**నల్లబెల్లి, జనవరి 13 ( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండల కేంద్రంలో మంగళవారం జయశ్రీ, భరతమాత, ఉషోదయ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ప్రథమ పౌరురాలు, సర్పంచ్ నాగెల్లి జ్యోతి, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు ఈసీ సభ్యులు కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్. కార్యదర్శిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా, జయశ్రీ గ్రామ సంఘంలో సభ్యులుగా ఉంటూ ఇటీవల మృతి చెందిన పత్తి సమ్మక్క, మడిపెద్ది సరస్వతి కుటుంబాలకు భీమా ధీమాను అందించారు. వారి నామినీలకు ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున, మొత్తం లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కులను సర్పంచ్ నాగెల్లి జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ఆపద సమయంలో సంఘ సభ్యుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ నగదు ఎంతో ఆసరాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ యాకూబ్, గ్రామ సంఘ సహాయకులు వివో ఏ రవీందర్, ప్రసాద్, అరుణ, వివిధ సంఘాల ఈసీ సభ్యులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించిన ఎస్ఐ

**టేకుమట్ల జనవరి 13 ప్రజాజ్యోతి న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకోసం ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు అర్రివ్ అలైవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామప్రజలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎస్ఐ దాసరి సుధాకర్ మాట్లాడుతూముఖ్యంగా యువత మంచి మార్గంలో నడవాలని ట్రాఫిక్ నియమాలు పాటించాలనివాహనాలు నడిపేటప్పుడు స్పీడ్ గా వెళ్లకుండా హెల్మెంట్ లేకుండా మద్యంతాగి వాహనాలు నడపరాదని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విలువైనటువంటి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు.గ్రామం లోని గతం లో రోడ్డుప్రమాదం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికుటుంబసభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రమాదాల కారణంగా వారు ఎదుర్కొంటున్న మానసిక వేదన,ఆర్థిక ఇబ్బందులను వారి అనుభవాల ద్వారానే ప్రజలకు తెలియజేశారు. ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే అర్రివ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని



ఎస్ఐ స్పష్టం చేశారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి వీరేశం,గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చెల్పూర్ జెన్ కో లో ( టిఈఈ 1104) తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. రీజినల్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో కేటీపీపీసీఈ చిత్రప్రగడ శ్రీప్రకాష్ చేతులమీదుగా డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సిఇ దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించారు. యూనియన్ ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తిచేసుకుని ప్లాటినం జూబ్లీ 1950 - 2026 అందరి ఆదరాభిమానాలతో నడుస్తుందని ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రధాన కార్యదర్శి కనకరాజు , జెన్ కో యూనిట్ ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి, జెన్ కో అడిషనల్ సెక్రెటరీ ముక్తేశ్వ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్ రీజినల్ కోశాధికారి అల్లం సంపత్ , రీజినల్ అడిషనల్ సెక్రెటరీ దొడ్డ అనంత రామయ్య , రీజినల్ ఉపాధ్యక్షులు పాతూరి తిరుపతి ,



కంచు సదానందం మురళీమోహన్ రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దావర్ల సురేష్, రీజినల్ అసిస్టెంట్ సెక్రెటరీ కూన్ సింగ్ , రవీంద్రాచారి అరుణ్ కుమార్ రెడ్డి గారు, జి అనిత, కె సరస్వతి , నిహారిక , నబిత శోభారాణి గ ముమీన వసంత చంద్రమౌళి నరేందర్ సమ్మయ్య రవీందర్ రాజేశ్వర్ రావు, వెల్దండి శ్రీహరిఅంకం సురేష్ ,కోటేశ్వర రావుఎల్లస్వామి ,రమేష్ ,గురవయ్య రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**

గణపురం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మంగళవారం స్థల పరిశీలన చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో నిర్మించ తలపెట్టిన మరుగుదొడ్లను అనువైన స్థలంలో నిర్మించేలా స్థల పరిశీలన చేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వెంకటేష్ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ ఉపాధి హామీ ఇన్చార్జి ఏపీవో రాజు పంచాయతీ కార్యదర్శి ఉమ్మళ్ళ విజేందర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ పాల్గొన్నారు.

## రవీందర్ రావును కలిసిన పార్టీ శ్రేణులు

**ఖానాపూర్ /జనవరి: 13(ప్రజా జ్యోతి)**



భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన తక్కలపల్లి రవీందర్ రావు ను మంగళ వారం ధర్మరావుపేట గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న తో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల సత్యం గౌడ్, ముఖ్య నాయకులు వెన్ను సమ్మయ్య, మేడి సమ్మయ్య గౌడ్, నడిపెల్లి రాజేశ్వర్ రావు, కోదాటి రవీందర్ రావు, కత్తల వెంకటేశ్వరరావు, అడ్డూరి మోహన్రావు, కత్తల మాధవరావు, తక్కలపెల్లి కరుణాకర్ రావు, తక్కలపల్లి ప్రభాకర్ రావు, ఆరెల్లి సంపత్ రావు, బొంపల్లి వెంకటేశ్వరరావు, పల్లెపాటి సంపత్ రావు, భాష బోయిన ఐలయ్య, చంచల కృష్ణ, జంగిలి బిక్షపతి, జక్కుల యాకయ్య, పోతరాజు కృష్ణ, కూస కుమార్, సౌరప్ నవీన్, ఆరకాల ఎల్లస్వామి, గాదే కుమారస్వామి, జూకురి మల్లికార్జున్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**నర్సంపేట జనవరి 13 (ప్రజాజ్యోతి)**



నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో బుడగొండ కోమల 48000/-,తాత ఓదెలు 48000/-,గాదం రమేష్ 8000/-చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం రాజేందర్ మండల పార్టీ కార్యదర్శి బుడగొండ బిక్షపతి వార్డ్ సభ్యులు గాదం అన్వేష్ మాజీ సర్పంచ్ వంగ కొమురయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లుబెల్లి రాంరెడ్డి సట్ల రాజేందర్ తాత నరేష్ ఉక్కస్వామి గోల్లేనా సమ్మయ్య లెంకల రవి సంకటి సాంబరెడ్డి చెవ్వా సారయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటినుండి నగరంపల్లి లో క్రికెట్ క్రీడలు ప్రారంభం

### 50 మంది క్రీడాకారులకు టీ షర్ట్ ల పంపిణీ

### సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు బుధవారం నుండి నగరంపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడలు ప్రారంభంకానున్నాయి.ఈ సందర్భంగా క్రికెట్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు 50 టీ షర్టులను భూక్య తావూర్య నాయక్ , మంగ గోపాల్, బోయినసురేష్ లు మంగళవారం అందజేశారు. క్రికెట్ క్రీడల నిర్వహణ సందర్భంగా క్రీడాకారులకు అనువుగా గ్రౌండ్ ను సిద్ధం చేసిన నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ దంపతులకు నగరంపల్లి గ్రామ యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులుగా ఆకునూరి సతీష్ చారి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**



గణపురం మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందినఆకునూరి సతీష్ చారిని సామాజిక న్యాయ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు సతీష్ చారి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం లో చురుకుగా పని చేయడంతో విశ్వ బ్రాహ్మణ న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు శృంగారపు భాస్కరా చారి,కలకోట శ్రీధరాచారి ఆలోచనమేరకుఆకునూరి సతీష్ చారి ని సామాజిక న్యాయం లో భాగం గా జిల్లా అధ్యక్షులు గా నియమించారు.

## గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### అప్పయ్య పల్లి సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**



రైతులు గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అప్పయ్య పల్లి సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్ అన్నారు. మంగళవారం అప్పయ్యపల్లి గ్రామం లో గొర్రెలు మేకల మందలకు ఉచిత గర్భకోష చికిత్స కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. గొర్రెలు మేకలకు గర్భకోశ టీకా మందులను వేయించాలని అన్నారు . పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గర్భకోశ టీకా మందుల వల్ల గొర్రెలు మేకలలో పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్ పెద్దకాసు కుమారస్వామి గోపాలమిత్ర సురేందర్ యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీని పునర్నిర్మించాలి

**సర్పంచ్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల వినతి**

**కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని విన్నపం**



**నల్లబెల్లి, జనవరి 13( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)కి నూతన చైర్మన్‌తో పాటు పూర్తిస్థాయి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ. గత కొన్ని ఏళ్లుగా గ్రామంల్లో సర్పంచ్‌లు లేని కారణంగా పాత కమిటీలే కొనసాగుతూ వచ్చాయని గుర్తుచేశారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు ముగిసి, కొత్త సర్పంచ్‌లు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు వీడీసీని కూడా పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే నూతన పాలకవర్గ ఎన్నిక ప్రక్రియను చేపట్టాలని ఆయన కోరారు.?వినతిపత్రం అందజేసిన వారిలో ప్రభాకర్, అశోక్, భిక్షపతి, లింగయ్య, పవన్, అఖిల్, కిషోర్, సిద్ధూ, హరీష్ తదితరులు ఉన్నారు

# ఎస్ఆర్ఎస్‌పి కాలువ ఆక్రమణలపై ఉక్కుపాదం

**13 మందికి నోటీసులు జారీ చేసిన అధికారులు**

**క్షేత్రస్థాయిలో మార్కింగ్ పూర్తి తొలగింపునకు సన్నద్ధం**

**నల్లబెల్లి, జనవరి 13( ప్రజా జ్యోతి):**





నల్లబెల్లి మండల పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్‌పి) కాలువ భూముల ఆక్రమణ దారులపై నీటిపారుదల శాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. డిబిఎం. 38 కాలువ పరిధిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని గుర్తించి, ఇప్పటికే 13 మందికి నోటీసులు జారీ చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది. అధికారుల జాబితా ప్రకారం 13 మందికి ఈ నెల 7వ తేదీన మొదటి విడత నోటీసులు అందజేశారు. ఈ నోటీసుల నేపథ్యంలో మంగళవారం కాలువ పరిధిలో అధికారులు విస్తృతంగా పర్యటించి మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఆక్రమణకు గురైన భూములను స్పష్టంగా గుర్తించి హద్దులు నిర్ణయించారు. కాలువల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా ఉందని, నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందని, త్వరలోనే ఆక్రమణల తొలగింపు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడే క్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# స్లాట్ బుకింగ్ ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ఆన్లైన్ నిర్వాహకులు

**చాలాను ద్వారా ఫీజు తక్కువ చెల్లించారంటూ రైతులకు నోటీసులు**

**అయోమయంలో బాధిత రైతులు**




**కొడకండ్ల, జనవరి 13 (ప్రజాజ్యోతి) :**
దరణీ, భూభారతి ద్వారా ప్రభుత్వంకు స్లాట్ బుకింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో రాష్ట్రంలో, జిల్లాలో అవకతవకలు జరిగిన నేపథ్యంలో మోసాన్ని గుర్తించిన అధికారులు విచారణ చేపట్టిన సందర్భంగా కొడకండ్ల తహసీల్దార్ మండలంలో జరిగిన రిజిస్ట్రేషన్ చాలాను చెల్లింపులలో తేడాలు ఉన్న డాక్యుమెంట్లకు సంబంధించిన రైతులకు నోటీసులు జారీ చేశారు. వీరు సరిఐన రుసుం చెలించలేదనీ, నిభంధనలకు విరుద్ధం గా చేయించు కున్నారనీ మిగతా రుసుం మీరు చెలించాలనీ, పట్టాఅయిన రైతులకు నోటీస్ ద్వారా ఆదేశాలు జారీ చేయడం తో రైతులు తహసీల్దార్ కార్యాలయం కు చేరుకోగా విషయం తెలిన స్థానిక పాత్రికేయులు తహసీల్దార్ కార్యలయం కు వెళ్లి తహసీల్దార్ కోల చంద్రమోహన్ వివరణ కోరగా జిల్లా అధికారులు 25మంది రైతుల, రిజిస్ట్రేషన్ డబ్బులు నిభంధన ప్రకారం, ప్రభుత్వ ఖాతాలో జమ కాలేదనీ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆన్లైన్ రిపోర్ట్ తీసుకున్నామనీ, ఈ సందర్భంలో రికార్డు పరిశీలించి న తర్వాత 6 రిజిస్ట్రేషన్ లు సరి అయినవిగా బావించి, పై అధికారుల ఆదేశాల మేరకు 19మంది కీ రికవరీ నోటీసులు అందచేశామనీ, పాత్రికేయులకు వివరణ ఇచ్చారు.

# మాజీ ఎంపీటీసీ రాజబాబును పరామర్శించిన పరపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జనవరి 13 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలోమంగళ వారం మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, మరియు మండల పార్టీ నాయకులు పుట్ట మధు రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడి, హన్మకొండ హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని ఇంటి వద్ద కు వెళ్లి పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరాబోయిన వీరాస్వామి,మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మండల పార్టీ నాయకులు అయిన



లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి,పార్టీ ముఖ్య నాయకులు కృష్ణ రావు, ఆకుల సమ్మయ్య, ఎండీ అంజాద్, మంగిశెట్టి రాజు, పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- గణపురం సిఐ కరుణాకర్ రావు - చెల్పూర్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమం**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**
ప్రమాద రహిత సమాజం కోసం బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గణపురం సిఐ కరుణాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో రోడ్డు సేఫ్టీ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అనుమతించిన వేగ పరిమితిని మించకుండా వాహనాలు




నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణదాతకు అరుదైన గుర్తింపు

**గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్‌గా నంగునూరి రామమూర్తి నియామకం**

**నల్లబెల్లి, జనవరి 13( ప్రజా జ్యోతి):**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, అత్యవసర సమయాల్లో ప్రాణదాతగా నిలిచిన నంగునూరి రామమూర్తి సేవలకు తగిన గుర్తింపు లభించింది. గత కొన్నేళ్లుగా 108 అంబులెన్స్ సేవల్లో పనిచేస్తూ ఎందరో ప్రాణాలను కాపాడిన ఆయన, తాజాగా ప్రభుత్వ గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్‌గా నియమితులయ్యారు. మంగళవారం నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో 108 సేవల్లో రామమూర్తి పేరు ప్రఖ్యాతులు పొందారు. ప్రమాద సమయాల్లో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ ఆసుపత్రికి చేర్చడంలో ఆయన చూపిన




చొరవను మండల ప్రజలు ఎన్నటికీ మరువలేరు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన ప్రభుత్వం, తాజాగా ల్యాబ్ టెక్నీషియన్‌గా బాధ్యతలు అప్పగించింది. రామమూర్తి నియామకం పట్ల గ్రామస్తులు, స్నేహితులు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా ఆయన నియామకం వల్ల పేద రోగులకు మరింత మెరుగైన పరీక్షలు, సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# కబడ్డీ పోటీల్లో రేలకుంట విజేత

## హోరాహోరీగా సాగిన జిల్లా స్థాయి టోర్నీ విజేతలకు బహుమతుల ప్రధానం




**నల్లబెల్లి, జనవరి 13( ప్రజాజ్యోతి):**
నల్లబెల్లి మండల కేంద్రంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. రెండు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లు తమ ప్రతిభను చాటాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన రేలకుంట జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా నిలిచింది. ఈ జట్టుకు కెప్టెన్ పప్పు రాజు కుమార్ నాయకత్వం వహించారు. కాగా, నాచినపెల్లి జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ జట్టుకు సంతోష్ కెప్టెన్‌గా వ్యవహరించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మండల నాగేంద్ర బాబు, కాకతీయ రిపోర్టర్ నాగంపెల్లి కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షుడు వినయ్, ఉపాధ్యక్షుడు దేవరాజ్, సభ్యులు నరేష్, నితిన్ తదితర యువ నాయకులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రకటించారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి జనవరి 13 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర డీజీపీ గౌరవంగా ప్రారంభించిన(అరైవ్ అలివ్) కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ క్షేమంగా ప్రయాణించి తిరిగి ఇంటికి చేరాలనే ఉద్దేశంతో మహోన్నత లక్ష్యంతో వరంగల్ కమిషనరేట్‌లో ఉద్యమంగా ప్రారంభమైంది అని అన్నారు డీసీపీ ధార కవిత మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద వాహనదారులు,ఆటో డ్రైవర్లు,బాటసారులకు ఎల్కతుర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ డీసీపీ దార కవిత హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ దార కవిత మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగ పరిమితిని మించి ప్రయాణం చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాల ముప్పు అధికమవుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. 'అరైవ్ అలివ్' కార్యక్రమాన్ని ప్రజలంతా సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ ప్రయాణికులు ఆటో డ్రైవర్ల బాటసారులు తదితరులు పాల్గొన్నారు

# రైతు కుటుంబాల శ్రమకు, నిబద్ధతకు లభించిన గుర్తింపు

### కరీంనగర్ డైరీ- చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు




**కరీంనగర్ జనవరి 13 (ప్రజా జ్యోతి ):**
కరీంనగర్ డైరీ రంగంలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఇండియన్ డైరీ అసోసియేషన్ సౌత్ జోన్ వారు ఇటీవల ఏర్పాటు చేసిన సదరన్ డైరీ ఫుడ్ కాంక్లేవ్ 20 26 ప్రోగ్రాంను క్షీర విప్లవ పితామహుడు స్వర్గీస్ కొరియన్ జన్మస్థలం అయన కేరళ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక ఔట్ స్టాండింగ్ ప్రొఫెషనల్ అవార్డు 2025 అందజేశారని కరీంనగర్ డైయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు తెలిపారు.కరీంనగర్ డెయిరీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ,"నాకు లభించిన ఈ అవార్డు వ్యక్తిగతంగా నాకు దక్కిన గౌరవం కాదు. కరీంనగర్ డెయిరీతో అనుబంధమున్న లక్షలాది పాడి రైతు కుటుంబాల శ్రమకు, నిబద్ధతకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నాను. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శక పాలనతో ముందుకు సాగితే ఏ సంస్థైనా అభివృద్ధి సాధిస్తుందనడానికి కరీంనగర్ డెయిరీ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది" అని అన్నారు.రోజుకు 12 వేల లీటర్ల పాలసేకరణ నుంచి రెండు లక్షల లీటర్ల స్థాయికి చేరుకోవడం, డెయిరీ టర్నోవర్ రూ.7 కోట్ల నుంచి రూ.450 కోట్లకు పెరగడం వెనుక రైతుల నమ్మకం, ఉద్యోగుల కృషి, పాలవర్గ సభ్యుల సహకారం ఉందని ఆయన పేర్కొన్నారు. "పాడి రైతుల ఆదాయం పెంచడమే మా ప్రధాన లక్ష్యం. అందుకే కళ్యాణ మస్తు, పాడిరైతు బరోసా, పాలనిధి వంటి సంక్షేమ పథకాలు అమలు చేశాం. పశు ఆరోగ్య శిబిరాలు, వెటర్నరీ అంబులెన్స్, నాణ్యమైన పశుదాణ, సార్టెడ్ సీమెన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చాం" అని వివరించారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్

**ధర్మారం జనవరి13(ప్రజా జ్యోతి న్యూస్):**తెలంగాణ డీజీపీ ఉత్తర్వుల మేరకు ారాతీతీఅజవ-ారా×ఎజు అనే ప్రోగ్రామ్ ని కటికెనపల్లి గ్రామంలో ధర్మారం ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. దానిలో భాగంగా వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,కారు లేదా వేరే వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకొని డ్రైవ్ చేయాలన్నారు. సెల్ మాట్లాడుతూ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ వాహనదారులకు సూచించారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్లు సతీష్,భూమయ్య ఉన్నారు.



# ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్ శ్రీవాణి

### పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేత.



**ధర్మారం జనవరి13(ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని శాయంపేట గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో మహిళా మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు హాజరై వివిధ రక రకాల రంగులతో ముగ్గులు వేశారు.తెలంగాణ సాంస్కృతి కి అద్దం పట్టేలా ముగ్గులు వేసిన మహిళా మణులకు బహుమతులు అందజేశారు. మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ శ్రీవాణి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యల రజిత రాకేష్,వార్డ్ సభ్యులు పబ్బతి స్వామి, చేనేల్లి సత్తయ్య,బొమ్మగాని సాక్షిత మహేష్,ఆకునూరి మల్లేష్,కాంపెల్లి ఏషమ్మ, ఐలవేణి కనుకమ్మ,కాంపెల్లి కిష్టయ్య,అంగన్వాడీ టీచర్ బద్దం భాగ్యలక్ష్మి,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు ప్రారంభం

### సర్పంచ్ భూక్య సంగీత.

**ధర్మారం,జనవరి 13(ప్రజాజ్యోతి న్యూస్):**
మండలంలోని కొత్తూరు గ్రామంలో సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు.గ్రామంలోని అన్ని వార్డుల్లో జెసిబి సహాయంతో చెత్త తొలగింపు, డ్రైనేజీలు శుభ్రపరచడం,రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు ముమ్మరం చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం,గ్రామస్తుల మద్దతుతో కొత్తూరు గ్రామ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రమేష్,ఉప సర్పంచ్ సామల నాగభూషణం,గ్రామ కార్యదర్శి మల్లేశం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

